సింగరేణిలో ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

కొత్తగూడెం సింగరేణి, మార్చి 7: సింగరేణి బొగ్గు గనుల సంస్థలోని ఆయా విభాగాల్లో ఖాళీగా ఉన్న 173 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేశామని జీఎం పర్సనల్ బసవయ్య తెలిపారు. జూనియర్ మైనింగ్ ఆఫీసర్ 87 పోస్టులు, జూనియర్ టెక్నిక్ ఆఫీసర్ (మెకానికల్)28, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (ఎలక్ట్రికల్)21, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (సివిల్)11, జూనియర్ ఆఫీసర్ (ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్) 4, జూనియర్ ఆఫీసర్ (అకౌంట్) 4, జూనియర్ శానిటరీ ఇన్స్పెక్టర్ 5 పోస్టులు ఉన్నాయని జీఎం తెలిపారు. ఈ పోస్టులకు ఈ నెల 20 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని, వివరాల కోసం మార్చి 20వ తేదీ నుంచి సింగరేణి వెబ్‌సైట్‌లో చూడవచ్చని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో మొత్తం 321 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో 272 పోస్టుల భర్తీకి మొదటి విడతగా ఫిబ్రవరి 22వ తేదీన నోటిఫికేషన్ జారీ చేశామని, మిగిలిన 49 పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. అభ్యర్థులను దళారులను నమ్మి మోసపోవద్దని, మెరిట్ ఆధారంగానే ఎంపికలు ఉంటాయని అన్నారు.

జాతరలో తప్పిపోయిన మహిళ.. కుటుంబ సభ్యులకు అప్పగింత

కరకగూడెం, మార్చి 7: మేడారం జాతరకు వచ్చిన ఓ వృద్ధురాలు తప్పిపోయింది. ఆమె రెండు వారాల తర్వాత భద్రాద్రి జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో ప్రత్యక్షమైంది. పోలీసులు ఆమెను సురక్షితంగా వృద్ధాశ్రమంలో ఉంచి గురువారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. తెలిసిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లాకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన కొందరు మేడారం జాతరకు వచ్చారు. వారిలో అంతంతమాత్రంగా స్థిమితం ఉన్న వెంకటమ్మ అనే వృద్ధురాలు తప్పిపోయింది. దీంతో ఆమె కుమార్తె కావేరి జనగాం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. 15 రోజులు గడుస్తున్నా తప్పిపోయిన మహిళ ఆచూకీ లభించలేదు. జాతర నుంచి తప్పిపోయిన మహిళ ఇటీవల కరకగూడేనికి చేరుకున్నది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఎస్సై రాజేందర్ ఆమెను మణుగూరులోని ఓ వృద్ధాశ్రమానికి తరలించారు. పోలీసులు ఎంతో ఓపికగా ఆమెతో మాట్లాడి కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకుని వారికి సమాచారం అందించారు. గురువారం వారు మణుగూరుకు చేరుకుని వెంకటమ్మను తమ స్వస్థలానికి తీసుకెళ్లారు. వెంకటమ్మను సురక్షితంగా అప్పగించినందుకు ఆమె కుటుంబ సభ్యులు ఎస్సై రాజేందర్‌తోపాటు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి: ఎస్పీ

కొత్తగూడెం క్రైం: ఎస్పీ కార్యాలయంలో మహిళా అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు, లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం ఎడ్యుకేషన్: ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న దృశ్యం

కొత్తగూడెం క్రైం: స్పోర్ట్స్ మీట్‌లో పతకాలు సాధించిన రత్నకుమారిని అభినందిస్తున్న ఎస్పీ

మహిళలు అన్ని రంగాల్లో ముందుంజలో ఉండాలని ఎస్పీ రోహిత్‌రాజు ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలోని తన కార్యాలయంలో గురువారం జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలోని ఆయా మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలు, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందున్నారని, పురుషులతో సమానంగా మహిళలు కూడా రాణించడం అభినందనీయమన్నారు. అనంతరం మహిళలను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మహిళలకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి ప్రోత్సహక బహుమతులు అందజేశారు. కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల గచ్చిబౌలిలో జరిగిన పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో పతకాలు సాధించిన మహిళా కానిస్టేబుల్ రత్నకుమారిని ప్రత్యేకంగా సన్మానించారు.

- నమస్తే నెట్‌వర్క్

పాల్వంచ: కేక్ కట్ చేస్తున్న డీఎంహెచ్‌వో, వైద్యులు, ఇల్లెందు రూరల్: సన్మానిస్తున్న నిమ్మి ఆనంద్, మణుగూరు టౌన్: సన్మానిస్తున్న ఏరియా జీఎం రామచందర్

ఎంపీలను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నామాను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాల్వంచ, మార్చి 7: రాజ్యసభ సభ్యుడిగా రెండోసారి ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న నామా నాగేశ్వరరావు పాల్వంచ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు వేర్వేరుగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరాంమూర్తి, పూసల విశ్వనాథం, కరాటే సింధూ తపస్వీ, డిష్ నాయుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజును కలిసిన నాయకులు

ఎంపీ వద్దిరాజును సన్మానిస్తున్న నాయకులు

కొత్తగూడెం అర్బన్/ లక్ష్మీదేవిపల్లి, మార్చి 7: రాజ్యసభ సభ్యుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు గురువారం ఖమ్మంలో కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మోరె భాస్కర్‌రావు, సంకుబాపన అనుదీప్, హుస్సేన్, అక్బర్, లావుడ్యా పూర్ణ, బానోత్ రాజేశ్, ధరావత్ సూర్య, ధరావత్ కిరణ, లావుడ్యా కాశీరాం పాల్గొన్నారు.

11.5 టన్నుల గంజాయి దహనం

- డీడీడీసీ చైర్మన్, ఎస్పీ రోహిత్‌రాజు

గంజాయిని దహనం చేస్తున్న పోలీసు అధికారులు

కొత్తగూడెం క్రైం, మార్చి 7: ప్రభుత్వ నిషేధిత గంజాయిని జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సీజ్ చేసిన పోలీసులు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ (డీడీడీసీ) ఆధ్వర్యంలో హేమచంద్రాపురంలోని నిర్మానుష్య ప్రదేశంలో గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ కమిటీ చైర్మన్, ఎస్పీ రోహిత్‌రాజు ఆ వివరాలను వెల్లడించారు. జిల్లాలోని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 33 కేసుల్లో సీజ్ చేసిన సుమారు రూ.28 కోట్ల విలువైన 11,545 కేజీల గంజాయిని హేమచంద్రాపురం శివారులోని నిర్మానుష్య ప్రదేశంలో పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం దహనం చేసినట్లు చెప్పారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం సీజ్ చేసిన గంజాయిని భాగాలుగా విభజించి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో తూకం వేయించినట్లు చెప్పారు. దానిని పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వుల మేరకు దహనం చేసినట్లు వివరించారు. ఏఆర్ ఏఎస్పీ విజయ్ బాబు, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్, డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యులు, భద్రాచలం ఏఎస్పీ పరితోశ్ పంకజ్, పాల్వంచ డీఎస్పీ ఆర్.సతీశ్‌కుమార్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సీ ఇన్‌స్పెక్టర్ మడిపెల్లి నాగరాజు, ఆర్ఐ (ఎంటీవో)సుధాకర్, ఆర్ఐ (వెల్ఫేర్) కృష్ణారావు, ఆర్ఎస్సై జగన్ పాల్గొన్నారు.

గద్దెనెక్కిన పగిడిద్దరాజు - సమ్మక్క

వనం నుండి సమ్మక్కను గుడివద్దకు తీసుకొస్తున్న పూజారులు

గుండాల, మార్చి 7: దక్షిణ భారతంలో అతి పెద్ద గిరిజన జాతర మేడారం జాతర. ఇటీవల అక్కడ జాతర ముగిసింది. ఈ సందర్భంగా యాపలగడ్డకు చెందిన అరెం వంశీయులు సమ్మక్క భర్త పగిడిద్దరాజు జాతర నిర్వహించారు. గురువారం బర్ల గుట్ట నుంచి పగిడిద్దరాజు, సమ్మక్కను గ్రామంలోని గద్దెల వద్దకు తీసుకొచ్చారు. అనంతరం పగిడిద్దరాజు-సమ్మక్క ఎదురెల్లు వేడుక నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో డోలీలు, డప్పు వాయిద్యాల నడుమ అరెం వంశీయులు జోగుకు వెళ్లారు. రాత్రి వన దేవతకు గంగా స్నానం చేయించారు. జిల్లా నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచీ భక్తులు తరలి వచ్చారు. మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చుపటేల్ హాజరయ్యారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సీఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మహిళా దినోత్సవ స్ఫూర్తికి.. మావోయిస్టు పార్టీ వ్యతిరేకం: ఎస్పీ

కొత్తగూడెం క్రైం, మార్చి 7: మహిళా దినోత్సవ స్ఫూర్తికి మావోయిస్టులు వ్యతిరకంగా వ్యవహరిస్తున్నారని ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయాల్లో మహిళలకు కల్పించిన స్థానం సమాజం ప్రగతి పథంలో పయనిస్తుందని అన్నారు. ఇందుకోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాయని తెలిపారు. కానీ మావోయిస్టు పార్టీ మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని అన్నారు. మహిళల సాధికారత గురించి ఇటీవల మావోయిస్టులు విడుదల చేసిన ప్రకటనలు వాస్తవ విరుద్ధమని అన్నారు. ప్రతిభా పాటిల్, ద్రౌపతి ముర్ములు ఈ దేశానికి రాష్ట్రపతులు కావడమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమని వివరించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, Palvoncha Branch Rep. by its Branch Manager it is stated that Smt. **Nukala Lingamma** W/o. Nukala Biksham, Aged : 28Years, **R/o.** H.No. 2-18/1, Tekula cheruvu Village, Burgampad Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

RCC Building with a plinth area of 357.00 Sq. feet & ACC roofed house witha plinth area of 204.00 Sq. Feet in house site of an extant of 245.91 Sq.yards relating to H.No.2-18/1 situated at Tekula cheruvu Village, Burgampad Village and Mandal, Bhadradri Kothagudem District bounded by : **EAST:** Somanaboina Prabhakar, **WEST :** Yenugula Srinu, **NORTH:** Nukala Upendram, **SOUTH :** R & B Road.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, Palvoncha Branch Rep. by its Branch Manager it is stated that Smt. **Nukala Uma Rani** W/o. Nukala Upender, Aged : 26Years, **R/o.** H.No. 2-18/2, Tekula cheruvu Village, Burgampad Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

RCC Building with a plinth area of 357.00 Sq. feet & ACC roofed house witha plinth area of 204.00 Sq. Feet in house site of an extant of 253.16 Sq.yards relating to H.No.2-18/2 situated at Tekula cheruvu Village, Burgampad Village and Mandal, Bhadradri Kothagudem District bounded by : **EAST:** Road, **WEST :** House of Yenugula Yadagiri, **NORTH:** Land of Dammalapati Seethaiah, **SOUTH :** House of Nukala Biksham.H.No.2-18/1.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278

గౌరవనీయులైన సీనియర్ సివిల్ న్యాయమూర్తి, మంథని

H.M.O.P.No: 10/2023

వీరి మధ్య:-

చింతం శిరీష ...వాది

మరియు

చింతం సుదర్శన్ ...ప్రతివాది

వాది ప్రతివాదులు ఇరువురు భార్యభర్తలు వీరు ప్రేమించుకొని పెద్దలను ఒప్పించి హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా జన్మించారు. కానీ వీరి మధ్య తీవ్ర మనస్పర్థలు వచ్చి గత నాలుగు సంవత్సరాల నుండి విడివిడిగా బ్రతుకుతున్నారు. అయితే వాది గారు తన భర్తపై మంథని పైకోర్టులో విడాకులు కావాలని కేసు వేసినారు అయితే ప్రతివాది కావాలని తెలిసి నోటీసులను తీసుకోవడం లేదు కావున వాదిగారు కోర్టు వారికి పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారు, కోర్టు వారు పేపర్లో ఇవ్వాలని అనుమతిని ఇచ్చినారు. కావున ప్రతివాది తేది 01-04-2024 రోజున నేరుగా లేదా న్యాయవాది ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు పైన పేర్కొన్న కోర్టులో తప్పక హాజరు కాగలరని మనవి లేని ఎడల ఆ తర్వాత ఎలాంటి అభ్యంతరాలు చెప్పినా చెల్లనేరవు కనుక ఈ పేపర్ ద్వారా బహిరంగ ప్రకటన ఇవ్వడం జరిగినది.

ఇట్లు.. సం/- **కిలిశెట్టి సదన్ కుమార్, న్యాయవాది**
8వ కాలనీ. సెల్: 98499 52580

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, Kothagudem Branch Rep. by its Branch Manager it is stated that **Mamidi Radhika** D/o. Lakkineni Venkata Sobhanachalam, W/o. Mamidi Srinivas Aged : 39Years, **Occ :** House Wife, **R/o.** H.No. 7-5-43, Medara Basthi, Kothagudem Town and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

AC Sheet roofed house in flinth area of 400 Sq.feet in the house site of an extent of 480 Sq.yards.in Sy.no. 142 bearing H.No. 7-5-43, Medara Basthi, Kothagudem Town and Mandal and Municipality, Bhadradri Kothagudem District bounded by : **NORTH :** House of Bikkulal, **SOUTH :** House of Chandramouli, **EAST :** House of G.Venkatamma, **WEST:** House of M Srinivasa And Private Way.

PALIVELA GANESH BABU
Kothagudem Dt:07.03.2024 Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278

క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడి మృతి

యశ్వంత్ (ఫైల్)

రామవరం, మార్చి 7 : క్రికెట్ ఆడుతూ గుండెపోటుకు గురైన ఓ యువకుడు మృతిచెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో గురువారం చోటు చేసుకుంది. గౌతంపూర్ మిలీనియం కాలనీకి చెందిన సింగరేణి కార్మికుడు పొనగంటి అంకూష్‌కు ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు యశ్వంత్(33)కు క్రికెట్ అంటే మక్కువ. ఈ క్రమంలో రోజు మాదిరిగానే క్రికెట్ ఆడేందుకు స్టేడియంకు వెళ్లాడు. క్రికెట్ ఆడుతున్న సమయంలో ఒంట్లో కాస్త నలతగా ఉన్నదని తోటి క్రీడాకారులకు చెప్పి బయటకు వచ్చి చెట్టు నీడన కూర్చొని ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. మొదట అతడికి ఫిట్స్ వచ్చిందని భావించిన మిత్రులు తర్వాత గుండెపోటుకు గురయ్యాడని గుర్తించి ఆస్పత్రికి తరలించే లోపే మృతిచెందాడు. దీంతో అతడి కుటుంబ సభ్యులతోపాటు స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు.

కార్ డ్రైవర్ ఆత్మహత్య

అశ్వారావుపేట, మార్చి 7: కార్ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై శ్రీరాముల శ్రీను తెలిపిన వివరాలు... మండలంలోని పేరాయిగూడెం మోడల్ కాలనీకి చెందిన మస్తాన్(48), సత్తుపల్లిలో కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మోడల్ కాలనీలోని తన మిత్రుడు జాఫర్ ఇంటికి నాలుగు రోజుల క్రితం వచ్చాడు. అతిగా మద్యం తాగి తిరుగుతున్న మస్తాన్.. గురువారం తన మిత్రుడి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నాలుగేళ్ళ క్రితం ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఇతడిపై రౌడీషీట్ కూడా నమోదైంది. ఇతడి కుమార్తె షహనాజ్ ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజన గ్రామాల్లో పోస్టర్లు

టేకులపల్లి, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని బోడు పోలీస్‌స్టేషన్ పరిధి బర్లగూడెం పంచాయతీ సిద్ధారం గ్రామ సమీపంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు వెలిశాయి. ఈ పోస్టర్లల్లో దళంలో చేరిన మహిళలపై లింగ వివక్ష, అత్యాచారాలు, వంటపని, బ్యాగుల మోతలాంటి వాటి నుంచి విముక్తి కల్పించాలని పోస్టర్లల్లో ఉన్నాయి.

గ్రామీణ రహదారులకు మహర్దశ

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

లక్ష్మీదేవిపల్లి: అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

లక్ష్మీదేవిపల్లి/ పాల్వంచ రూరల్, మార్చి 7: గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టబోతోందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వివిధ పథకాలతో నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో గురువారం పర్యటించిన ఆయన.. రేగళ్ల, మైలారం, బంగారుచెలక, చంద్రాలగూడెం తదితర గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల పనులకు శంకుస్థాపనలు చేసి మాట్లాడారు.

ఇసుక ర్యాంపు ప్రారంభం

సుదీర్ఘకాలం తర్వాత కొత్తగూడెం కేంద్రంలో ఇసుక ర్యాంపును ప్రారంభించుకోవడం వల్ల గృహ యజమానులకు ఊరట లభిస్తుందని, ప్రభుత్వ అభివృద్ధి పనులు కూడా వేగవంతంగా జరుగుతాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని సాటివారిగూడెం పంచాయతీలో 'మన ఇసుక - మన వాహనం' పేరుతో ఏర్పాటు చేసిన ఇసుక ర్యాంపును గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ భూక్యా సోనా, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో చలపతిరావు, పీఆర్ ఏఈ రామకృష్ణ, ఎంపీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శివానీ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి కృషి..

పాల్వంచ మండలంలోని ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని చంద్రాలగూడెంలోని పారేటివాగుపై రూ.3 కోట్లతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జికి గురువారం ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. జడ్పీటీసీ బరపటి వాసు, ఏంపీవో నారాయణ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటాం

కలెక్టరేట్ ఎదుట వైద్య ఉద్యోగుల ధర్నా

ప్లకార్డులు చేబూని వైద్యులు, ఉద్యోగుల నిరసన

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వైద్యులు, సిబ్బంది

కొత్తగూడెం అర్బన్, మార్చి 7 : నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్ఎం)లో పనిచేస్తున్న ఆల్ క్యాడర్ ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ప్లకార్డులు చేబూని నిరసన తెలిపారు. ఈ నెల 11న భద్రాచలంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వేతన జీవుల ఆకాంక్షలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వారికి మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు అరుణకుమారి, ఉమాదేవి, అనూష, శిరీష, సౌమ్య, మానస, స్రవంతి, వివిధ విభాగాల్లో పనిచేసే సిబ్బంది ప్రియాంక, పార్వతి, అరుణ, బాలనాగమ్మ, రాములమ్మ, కౌసల్య, జ్యోతి, పద్మజ, మనోజ్, వినయ్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అశ్వారావుపేటలో మినీ బస్ డిపో

-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేట రూరల్, మార్చి 7: అశ్వారావుపేట నియోజకవర్గాన్ని మోడల్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చెప్పారు. మండలంలోని నెమలిపేట గ్రామంలోని గిరిజనులు 36 మందికి జలగం వెంగళరావు (జేవీఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ మోటర్లు, పంపుసెట్లు, స్టార్టర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర సరిహద్దులోగల అశ్వారావుపేటను అద్భుతంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా ఇక్కడ త్వరలోనే మినీ బస్ డిపో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రూ.25లక్షలతో సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. గాండ్లగూడె-కావడిగుండ్ల రోడ్డు పనులను త్వరలోనే చేపడతామన్నారు. 152, 129 సర్వే నంబర్‌లోని భూముల సమస్యను సీసీఎల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. గిరిజన గ్రామాలకు జేవీఆర్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. ట్రస్ట్ బాధ్యుడు, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు మాట్లాడుతూ.. అశ్వారావుపేటలో ఆర్‌డీవో ఆఫీస్, ఇతర ప్రభుత్వ ముఖ్య కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యేకు సూచించారు. తహసీల్దార్ కృష్ణప్రసాద్, ట్రాన్స్‌కో ఏడీ వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్లు నిర్మల పుల్లారావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, ట్రాన్స్‌కో ఏఈ సంతోష్, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, **KORLAGUNTA SREENIVASA RAO** (OLD NAME) R/O. H.NO. 9-2-45, TEACHERS COLONY, PALVANCHA, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA. CHANGED MY NAME AS **KORLAGUNTA SRINIVASA RAO** (NEW NAME) S/O. KORLAGUNTA MALLAIAH.
KMM

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

లీజుకు కావలెను

★అన్నపురెడ్డిపల్లి గ్రామ పరిధిలో 1800 చ||అ|| మరియు పార్కింగ్ సౌకర్యం గల భవనం బ్యాంక్ కొరకు కావలెను. నిర్మాణములో వున్నవి కూడా పరిశీలించబడును. ది.15-03-2024 అంతకు ముందుగాని బ్రాంచిలో సంప్రదించగలరు. APGVB Manager, అన్నపురెడ్డిపల్లి, సెల్ : **9490157170**
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

ఖమ్మం సమావేశానికి మెచ్చా హాజరు

అశ్వారావుపేట, మార్చి 7: బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం ఖమ్మంలో గురువారం జరిగిన సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, నాయకులు యూఎస్ ప్రకాశ్‌రావు, మోహన్ హాజరయ్యారు. మెచ్చా మాట్లాడుతూ.. నామా గెలుపునకు తామంతా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సరిచేయాలి: డీఆర్‌డీవో

పాల్వంచ రూరల్, మార్చి 7: ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా లబ్ధి చేకూరని దరఖాస్తుదారులు మరోసారి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు చేసుకుంటే వాటిని మొదట రిజస్టర్‌లో నమోదు చేయాలని డీఆర్‌డీవో విద్యాచందన సూచించారు.